

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 325 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 22, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# సంఘ్ పరివార్ & ఆర్ఎస్ఎస్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని వ్యతిరేకించాయి !

### ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

### డాక్టర్,బరిగెల శివ

### జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**బెంగళూరు (జై భీమ్ డెస్క్)**

సంఘ్ పరివార్ మరియు ఆర్ఎస్ఎస్ గతంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని వ్యతిరేకించాయని,ఇంకా ఈరోజు కూడా రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నాయని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. మైసూర్ విశ్వవిద్యాలయంలో జరిగిన "అంబేద్కర్ అధ్యయన కేంద్రం 25వ వార్షికోత్సవం" మరియు "విశ్వజ్ఞానిని అంబేద్కర్ సభ భవన్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "అంబేద్కర్ తన జ్ఞానాన్ని సమాజ మార్పు కోసం ఉపయోగించిన మహనీయుడు. సమాజాన్ని అర్థం చేసుకుని, దాన్ని మార్చడానికి జీవితాన్ని అర్పించారు. బిజెపి, సంఘ్ పరివార్ అంబేద్కర్ పేరుతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు. వారు చెప్పేది అబద్ధం ు అంబేద్కర్ స్వయంగా 'సావర్కర్, డాంగే నన్ను ఓడించారు' అని తన చేతిరాతతో రాశారు." అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరించేలా బెంగళూరులో అంబేద్కర్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ స్థాపించామని, "అంబేద్కర్ అంబేద్కర్‌తో సమానం ఆయనను ఎవరూ భర్తీ చేయలేరు. కానీ ఆయన మార్గంలో నడవడం మన బాధ్యత" అని సీఎం తెలిపారు. అంబేద్కర్ ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత సమాజానికి సరిపోయే అత్యుత్తమ రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన ప్రశంసించారు. "సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై సనాతనీయులు బూటు విసరడం ఇప్పటికీ సమాజంలో సనాతనవాదం జీవించి ఉందని రుజువు చేస్తుంది. దళితులు మాత్రమే కాదు, ప్రజలు అందరూ ఇలాంటి చర్యలను వ్యతిరేకించాలి," అని సీఎం అన్నారు. "నేను బుద్ధుడిని,బసవుడిని, అంబేద్కర్‌ను నమ్ముతాను. హేతుబద్ధత,శాస్త్రీయత పెరగాలి. సైన్స్ చదివినవారు కూడా మూఢనమ్మకాలకు లోబడకూడదు," అని ఆయన పిలుపునిచ్చారు. సమాజ మార్పు కోరేవారి సహవాసంలో ఉండాలని, సాంప్రదాయవాదులను దూరంగా ఉంచాలని ఆయన సూచించారు.



డాక్టర్ బరిగెల శివ,
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## ఆరోగ్య రంగంలో హుస్నాబాద్ అభివృద్ధి



ఆసుపత్రి నిర్మాణం తరవాత పూర్తిస్థాయి స్టాఫ్
మంత్రి పన్నం ప్రభాకర్ వెల్లడి

2

## తెలంగాణ రైజింగ్‌కు సలహాలు

**ఈనెల 25 తో ముగియనున్న సర్వే**

**హైదరాబాద్,అక్టోబర్ 21(జై భీమ్ న్యూస్):**

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్- 2047 ' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్య్రానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ - 2047 ' సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్‌సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.

## బంగాళా ఖాతంలో అల్పపీడనం

తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వర్షాలు



7



## ఫ్రెండ్లీ పోలీసింగ్ చట్టాన్ని గౌరవించే వారికే

చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదు : సీఎం రేవంత్‌రెడ్డి

పోలీస్ అమరవీరులను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు

విధి నిర్వహణలో అమరులైన పోలీస్ కుటుంబాలను పరామర్శించారు

నిజామాబాద్‌లో విధి నిర్వహణలో వీర మరణం చెందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్

కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి జాబ్, 300 గజాల ఇంటి స్థలం ప్రకటించారు

పోలీస్ సురక్ష రూపొందించిన "అమరులు వారు"? పుస్తకాన్ని ఆవిష్కరించారు

వివరాలు 4లో

## అబద్ధాల ప్రచారంలో.. ఆరితేరిన బిఆర్ఎస్

కేబినేట్‌లో జరగని విషయాలపై దుష్ప్రచారం

దండుపాళ్యం బ్యాచ్ అంటూ విమర్శలా

హరీష్ రావు తీరుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి




2

## బిల్లుల కోసం సచివాలయం ముందు ధర్నాలు

ధర్నా చౌక్‌గా మారిన సచివాలయం

చిన్నకంట్రాక్టర్లకు చెల్లింపుల్లో నిర్లక్ష్యం

ప్రజారోగ్యం విస్మరించి..బస్తీదవా ఖానలపై నిర్లక్ష్యం

మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు



2



## పత్తి రైతులను ఆదుకునేందుకు పటిష్ఠ కార్యాచరణ

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు నియోజకవర్గంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఉపేక్షించేది లేదు

వివరాలు 6లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# బిల్లుల కోసం సచివాలయం ముందు ధర్నాలు





**ధర్నా చౌక్‌గా మారిన సచివాలయం**
**చిన్నకంట్రాక్టర్లకు చెల్లింపుల్లో నిర్లక్ష్యం**
**ప్రజారోగ్యం విస్మరించి..బస్తీదవాఖానలపై నిర్లక్ష్యం**
**మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్,అక్టోబర్ 21(జై భీమ్ న్యూస్):**

పరిపాలన కేంద్రంగా ఉండాల్సిన సచివాలయం కాంగ్రెస్ పాలనలో ధర్నాచౌక్ లా మారిందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మొన్న చిన్న కాంట్రాక్టర్లు సచివాలయం లోపల ధర్నా చేస్తే.. బిల్లులు చెల్లించాలంటూ ప్రభుత్వ అద్దె వాహన యజమానులు సచివాలయం ఎదుట ఆందోళన చేసిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్థ పాలనకు నిదర్శనమిదీ అని అన్నారు. కమిషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్లు, చిరు ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులు, జీతాలు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం శోచనీయమని హరీశ్‌రావు విమర్శించారు. వాహన అద్దె బిల్లులు హైదరాబాద్‌లో 10 నెలలుగా, జిల్లాల్లో 2 సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టడం అన్యాయమని అన్నారు. కమిషన్లు ఇవ్వడం లేదని అద్దె వాహనాల బిల్లులు చెల్లించడం లేదా అని నిలదీశారు. యజమానుల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే అ÷-దదె వాహనాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే కేసీఆర్‌పై కోపంతో కేసీఆర్ కిట్‌లు తీసేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పేదల ఆరోగ్యంపై రేవంత్‌కు శ్రద్ధ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టిందని మండిపడ్డారు. శేరిలింగంపల్లిలో బస్తీ దవాఖానను హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. ఏఏ మందులు అందుబాటులో ఉన్నాయి, వైద్య పరికరాలు పనితీరు, వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జీతాలు అందుతున్నాయా అని సిబ్బందిని అడగడంతో.. నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని తమ కష్టాలను హరీశ్ రావుతో చెప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ బస్తీ దవాఖానలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదని చెప్పారు. గ్రీన్ చానల్ మాటలకే పరిమితమయిందని విమర్శించారు. ఈహెచ్‌ఎస్ కింద బకాయిలు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. బిల్లులను పెండింగ్ పెట్టడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. బస్తీ ప్రజలకు తమ గడప దగ్గరే వైద్యం అందించాలనే ఉద్దేశంతో.. నాడు కేసీఆర్ గారు రాష్ట్రం మొత్తంలో 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. వాటిలో 110 రకాల మందులను, 134 రకాల టెస్టులను ఉచితంగా చేసేవారు. కానీ 22 నెలల కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానాలకే సుస్తీ పట్టుకున్నది. లింగంపల్లిలో ఉన్న బస్తీ దవాఖానా సిబ్బంది తమకు 5-6 నెలల నుండి జీతాలు రావడం లేదని బాధపడుతున్నారు. నిత్యావసరమైన మందులు కూడా అందుబాటులో లేవు. రేవంత్ ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. సీఎం రేవంత్ రెడ్డి కొత్త వైన్ షాపుల అప్లికేషన్ ఫీజు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాదని విమర్శించారు. దరఖాస్తులు తక్కువ వచ్చాయని వారం రోజులు గడువు పెంచిందని మండిపడ్డారు. మద్యం దుకాణాల మీద, ఆదాయం మీద ధ్యాస తప్ప ప్రజల ఆరోగ్యం శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్ ఎందుకు రావడం లేదని, బస్తీ దవాఖానలో మందులు ఎందుకు లేవని నిలదీశారు. బస్తీ దవాఖానల సిబ్బందికి జీతాలు ఎందుకు వస్తలేవన్నారు. ఒక్కరోజైనా రివ్యూ చేశావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మద్యం దుకాణాల గురించి తప్ప గరీబ్ వాళ్ల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ వచ్చినంక నల్లా నీళ్ళకు బిల్లులు వేసి పైసలు కట్టాలి అంటున్నరు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలె. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తేనే బస్తీ దవాఖానాలు బాగుపడతాయి.

## ఉద్యమనేత గబ్బెట సుధాకర్‌కు కన్నీటి వీడ్కోలు

**దళిత క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**



**వరంగల్ (జై భీమ్ న్యూస్)**

దళిత బహుజన ఉద్యమాలకు కంచుకొలముగా నిలిచిన దండోరా ఉద్యమ నేత గబ్బెట సుధాకర్ గారి మరణం దళిత ఉద్యమంలో తీరని లోటుగా మారింది.వరంగల్‌లో ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి, దళిత క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్ల కుమార్ మాట్లాడుతూ "సుధాకర్ దళిత, క్రైస్తవ హక్కుల సాధన కోసం అహర్నిశలు పోరాడిన నేత. ఎస్సీ వర్గీకరణ సాధనలో గల్లి నుండి ఢిల్లీ వరకు నాతో పాటు ఉన్నారు. ఉద్యమం లో ఎన్నో ఆటుపోట్లు వచ్చినా వెనుకడుగు వేయలేదు. హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ నిర్లక్ష్యంపై ప్రధానమంత్రి మోదీ పర్యటన సమయంలో నిరసనలో నిర్బంధం ఎదుర్కొన్న రోజుల జ్ఞాపకాలు ఇప్పటికీ మదిలో మిగిలిపోయాయి," అని కన్నీటి పర్యంతమయ్యారు. ఈర్ల కుమార్ మాట్లాడుతూ "సుధాకర్ చూపిన దారిలోనే దళిత క్రైస్తవ ఐక్యవేదిక నడుస్తుంది. ఆయన ఆశయాలు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తాం," అని అన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో బొర్రా బిక్షపతి (మాదిగ, ఎంఆర్పిఎస్ జాతీయ ప్రతినిధి), మాజీ ఏజీపీ అడ్వకేట్ జన్ను ఆనంద్ కుమార్, డా. సింగారపు సునీల్ (దళిత క్రైస్తవ ఐక్యవేదిక జిల్లా కోఆర్డినేటర్) మాదాసి బిక్షపతి, సందెల లాజర్,లింగాల ఇమ్మానియేల్,కొండ్ర రాజు, మంద బాబు,సిలువేరు చిన్నా, జన్ను మధుకర్, ఐత క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విసికె అభ్యర్థిగా తెలంగాణ శ్యామ్

**స్థానికుల హక్కుల కోసం పోరాటం ప్రారంభం**
**కుండ గుర్తుకే ఓటు వేయాలని పిలుపు**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో విముక్త చిరుతల కచ్చి (విసికె) అభ్యర్థిగా తెలంగాణ శ్యామ్ పోటీ చేయనున్నారు. స్థానికుల ఉద్యోగ, ఉపాధి, వ్యాపార హక్కుల పరిరక్షణ కోసం ఈ ఎన్నికను చారిత్రాత్మక సమరంగా మార్చాలని పార్టీ పిలుపునిచ్చింది. విసికె రాష్ట్ర కమిటీ ప్రకటన ప్రకారం ౹ "స్థానికులకే ఉద్యోగాల్లో, ఉపాధిలో, వ్యాపారాల్లో కనీసం 80 శాతం అవకాశాలు కల్పించే చట్టం తేవాలి. అలాగే స్థానిక వ్యాపారాలను రక్షించే ప్రత్యేక చట్టం తీసుకురావాలి" అని డిమాండ్ చేసింది. తెలంగాణ శ్యామ్ ప్రజలకు సుపరిచిత నాయకుడు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించిన ఆయన, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారు. స్త్రీలు, దళితులు, బీసీలు, మైనార్టీలపై జరిగే దాడులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ బాధితులకు అండగా నిలిచారు. మోండా మార్కెట్లో స్థానికులపై మార్వాడీ వ్యాపారుల దాడులను తీవ్రంగా వ్యతిరేకించి న్యాయం జరగాలని ఆందోళనలు చేశారు. విసికె పార్టీ నాయకులు తెలిపారు. "తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ వంటి ప్రధాన పార్టీలు ఉత్తరాది వ్యాపార వర్గాల వాణిజ్య రాజకీయాలకు బానిసలుగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో స్థానికుల ఆత్మగౌరవాన్ని కాపాడగల ఒకే నాయకుడు తెలంగాణ శ్యామ్ మాత్రమే" అని అన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ శ్యామ్ గారి 'కుండ' గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పోలింగ్ నవంబర్ 11, 2025న జరగనుంది. సంప్రదించండి 9000806754 విముక్త చిరుతల కచ్చి ౹ జూబ్లీ హిల్స్ నియోజకవర్గ కమిటీ.

## అబద్ధాల ప్రచారంలో ఆరితేరిన బిఆర్ఎస్

**కేబినేట్‌లో జరగని విషయాలపై దుష్ప్రచారం**
**దండుపాళ్యం బ్యాచ్ అంటూ విమర్శలా**
**హరీష్ రావు తీరుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి**

**హైదరాబాద్,అక్టోబర్ 21(జై భీమ్ న్యూస్):**

కేబినెట్ మంత్రులను దండుపాళ్యం బ్యాచ్ అంటారా అంటూ బిఆర్ఎస్ నేత హరీష్ రావుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫైర్ అయ్యారు. కేబినెట్లో జరగని విషయాలను జరిగాయని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలపై దాదాపు 600 పైగా ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై గత ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తించిందని విమర్శించారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. పదేండ్లు మేమే రాజులం తామే మంత్రులం అన్నట్లు వ్యవహరించారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దుయ్యబట్టారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఛాలెంజ్ విసిరారు. కేబినెట్‌పై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని.. కేబినెట్ సమావేశంలో వ్యక్తిగత అంశాలు చర్చ చేయలేదని తాను ప్రమాణం చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఈ వ్యవహారంపై మాజీ మంత్రికి సవాల్ విసిరారు మంత్రి. 'సిద్దిపేట వెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేద్దామా? హరీష్ సెంటిమెంట్‌గా భావించే దేవుడిపై ప్రమాణం చేయగలడా? ఇద్దరం తడిబట్టలతో ప్రమాణం చేద్దామా? మా తల్లి తండ్రులపై ప్రమాణం చేసి నేను ప్రమాణం చేస్తాను. నేను ముఖ్యమంత్రి అనుమతి తీసుకొని వస్తాను. నువ్వు ఆరోపించిన విషయాలను నిజమని ప్రమాణం చేయగలవా? ఏ శనివారం వస్తారో హరీష్ రావు చెప్పాలని, ఛాలెంజ్‌ను హరీష్ స్వీకరించాలన్నారు. కొండా సురేఖ బిడ్డ.. మా అందరికీ బిడ్డ లాంటిదే' అంటూ మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. హరీష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అమరావతి నిర్మాణంలో అమృత్ పథకం

**281 పనులకు రూ.10,319. 93 కోట్ల నిధులు**
**ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ శాఖ**

అమరావతి,అక్టోబర్21(జై భీమ్ న్యూస్): రాజధాని అమరావతి నిర్మాణంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా పట్టణాలలో తాగునీరు, డ్రైనేజీ సదుపాయాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. అమృత్ 2.0 పథకం కింద 281 పనులకు రూ.10,319. 93 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు మున్సిపల్ శాఖ తెలిపింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏపీయూఎఫ్ఐడీసీ, పబ్లిక్ హెల్త్, గ్రీన్ బిల్డింగ్స్ కార్పొరేషన్లకు ఈ పనుల నిర్మాణంతోపాటు నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు జారీ చేసి ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరోవైపు ఈ పనులు తీసుకునే సంస్థలు.. ఒప్పందం సమయంలో కొంత మొత్తం సెక్యూరిటీగా చెల్లించాలనే నిబంధనను విధించింది. ఈ పనులు సాగుతున్న సమయంలో ఈ నిధులు కట్ చేయకుండా మాఫీ చేసేందుకు అనుమతి సైతం ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం, పట్టణాల వాటా కోసం అవసరమైన నిధులను సేకరించేందుకు ంఖజఈఎఆఅకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇది రాష్ట్ర పట్టణాభివృద్ధి చరిత్రలోనే అతి పెద్ద పెట్టుబడి పెట్టిన ప్రాజెక్ట్‌గా రికార్డుల్లో నమోదవనుంది.అయితే మొత్తం ప్రాజెక్టు ఖర్చులో కేంద్రం రూ. 2, 470 కోట్లు.. రాష్ట్ర ప్రభుత్వం రూ.2, 490 కోట్లు విడుదల చేయను న్నాయి. ఇక ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ. 925 కోట్లు విడుదల చేయనుంది. పట్టణాల వాటా రూ. 590 కోట్లుగా నిర్ధారించింది. అంతా కలిపి ప్రాజెక్టు క్యాపెక్స్ రూ.6, 477 కోట్లుగా.. దీనికి 10 ఏళ్ల నిర్వహణ ఖర్చు రూ.1, 499 కోట్లుగా నిర్ణయించింది. క వడ్డీ ఖర్చు కింద రూ. 2,344 కోట్లు భారం పడనుంది. ఈ మొత్తం ప్రాజెక్టు విలువ రూ.10, 319. 93 కోట్లు.

## ఆరోగ్య రంగంలో హుస్నాబాద్ అభివృద్ధి

**ఆసుపత్రి నిర్మాణం తరవాత పూర్తిస్థాయి స్టాఫ్**
**మంత్రి పన్నం ప్రభాకర్ వెల్లడి**

**సిద్దిపేట,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

హుస్నాబాద్‌ను ఆరోగ్యరంగంలో నెంబర్ వన్ కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఎనిమిది మంది వైద్యులు పనిచేస్తున్నారని, కొత్త భవనం పూర్తి కాగానే 38 మంది డాక్టర్లు విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సందర్శించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న 250 పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన మంత్రి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సుమారు 82 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునాతన సదుపాయాలతో కూడిన 250 పడకల హాస్పటల్ నిర్మాణం జరుగుతోంది. హుస్నాబాద్‌లో నర్సింగ్ కాలేజీ స్థాపనకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మహాసముద్రం గండి పనులు టూరిజం అభివృద్ధి కోసం వేగంగా కొనసాగుతున్నాయి. గౌరవెల్లి కాలువల పనులకు భూసేకరణ జరుగుతోంది. రైతులు అందరూ సహకరించాలని కోరుతున్నాను అని తెలిపారు. ఇక మహిళా సంఘాల అభ్యున్నతికి పొన్నం సత్తయ్య ట్రస్టు ద్వారా 13 రకాల వస్తువులతో కూడిన స్టీల్ పాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. 'ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, ప్రాజెక్టులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్.. అన్ని రంగాల్లో హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం' అని మంత్రి స్పష్టం చేశారు.

## కోనసీమ బాణాసంచా పేలుడు ఘటన

**మృతుల కుటుంబాలకు 15 లక్షల చొప్పన పరిహారం**
**సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశం**

**అమరావతి,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

అంబేద్కర్ కోనసీమ జిల్లా పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబుతో భేటీ అయిన హోం మంత్రి అనిత, అధికారులు సురేష్, ఆకే రవికృష్ణ బాణసంచా పేలుడు ఘటనకు సంబంధించిన నివేదికను సీఎంకు అందించారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు మెటిరీయల్ మాన్యుఫాక్చరింగ్ చేశారని, హార్డ్ మెటీరియల్ వాడటం వల్లే స్పార్క్ వచ్చి, మాన్యుఫాక్చరింగ్ జరుగుతున్న ప్రాంతంపై పడిందని నివేదికలో అధికారులు పేర్కొన్నారు. ఏ మాత్రం నిబంధనలు పాటించలేదని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నివేదికను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, లైసెన్సు ఇచ్చే ముందు నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఎక్స్ ప్లోజివ్ మెటీరియల్ పై నియంత్రణ కోసం ఇక నుంచి ఆన్ లైన్ ద్వారానే కొనుగోళ్లు జరిగేలా చూడాలన్న ముఖ్యమంత్రి బాణసంచా కోసం ఉపయోగించే పదార్థాల కొనుగోళ్లు, తయారీపై పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం లేని తయారీ కేంద్రాలను, ఆథరైజేషన్ లేని వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దని సీఎం పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్ట్ కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేశారు. బాణసంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండాలన్నారు. అలాగే, పనిచేసే వారికి వ్యక్తిగత బీమా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## నేటినుంచి చంద్రబాబు దుబాయ్ పర్యటన

**మూడ్రోజులపాటు పారిశ్రామికవేత్తలతో భేటీ**
**విశాఖ సిఐఐ సదస్సుకు స్వయంగా ఆహ్వానం**

**అమరావతి,అక్టోబర్ 21(జై భీమ్ న్యూస్):**

నేటినుంచి మూడు రోజుల పాటు యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. పెట్టుబడుల సాధన కోసం యూఏఈలో ముఖ్యమంత్రి బృందం పర్యటన చేపట్టనుంది. వచ్చే నెల 14-15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు స్వయంగా ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సీఎం చంద్రబాబు దుబాయ్ వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో వన్ టు వన్ మీటింగులకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. పారిశ్రామికవేత్తలతో పాటు యూఏఈకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోనూ భేటీ కానున్నారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్÷-ఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొనున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో రేపు సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు చర్చించనున్నారు. అంతేకాకుండా, పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పలు ప్రాంతాలను సందర్శించనుంది. చంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో మంత్రులు టిజి భరత్, బిసి జనార్ధన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి పాల్గొననున్నారు. నవంబర్‌లో నిర్వహించే విశాఖ పార్టనర్షిప్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం.. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునేందుకు ఇప్పటికే సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో సీఎం చంద్రబాబు, నారా లోకేష్ రోడ్ షోలు నిర్వహించారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమంపై జిల్లా వైద్యాధికారి అప్పయ్య ఆకస్మిక తనిఖీ





**హన్మకొండ జిల్లా (సిద్దాపూర్) జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.అప్పయ్య మంగళవారం సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. జనవరి 2025 నుండి ఇప్పటివరకు ఈ కేంద్రంలో మొత్తం 1,890 మంది మహిళల ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహించగా, వారిలో 59 మంది రోగులను ఉన్నత చికిత్స నిమిత్తం పై ఆసుపత్రులకు రిఫర్ చేసినట్టు ఆయన తెలిపారు. ఫాలోఅప్ ప్రక్రియలో అలసత్వం చూపరాదని హెచ్చరిస్తూ, రిఫర్ అయిన కేసులపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేసి పూర్తి చికిత్స జరిగేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. తరువాత డాక్టర్ అప్పయ్య పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోచమ్మకుంటలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని కూడా పరిశీలించారు. జనవరి 2025 నుండి ఇప్పటివరకు ఈ కేంద్రంలో 1,428 మంది మహిళల ఆరోగ్య పరీక్షలు జరిపి, వారిలో 97 మందిని ఉన్నత చికిత్స కోసం పై ఆసుపత్రులకు రిఫర్ చేసినట్టు పేర్కొన్నారు. ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ - వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు అందరూ కలసి మహిళల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరిశీలించాలి. ఫాలోఅప్‌లో నిర్లక్ష్యం ఉండకూడదు. పూర్తి చికిత్స అందించే వరకు కృషి చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీపాల్ (సిద్దాపూర్ వైద్యాధికారి), డాక్టర్ దీప్తి (పోచమ్మకుంట వైద్యాధికారి), సూపర్వైజరీ సిబ్బంది, ఫార్మసీ ఆఫీసర్లు, హెల్త్ అసిస్టెంట్లు, సిస్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి

**ఎమ్మెల్యే నాగరాజు**

**శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి**



**జై భీమ్ న్యూస్ (హసన్ పర్తి)**

సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం, నాగారం గ్రామానికి చెందిన గ్రేహౌండ్స్ జూనియర్ కమాండర్ అమరవీరుడు పెరుగు రవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ు పోలీసులు ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేయడం అప్రతిమమైన ధైర్యసాహసం. దేశం కోసం, సమాజ శాంతి కోసం త్యాగం చేసిన వీరుల సేవలు చిరస్మరణీయమైనవి. వారి త్యాగమార్గం ప్రస్తుత పోలీసు సిబ్బందికి, యువతకు స్ఫూర్తిదాయకం. ప్రభుత్వం ఎల్లప్పుడూ పోలీసు శాఖ సంక్షేమం కోసం కృషి చేస్తోంది. ప్రజలందరూ పోలీసుల పట్ల గౌరవభావం కలిగి, సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌరు రాజి రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి. అన్వర్, కాంగ్రెస్ నాయకులు బండారి మొగిలి, చాందరాజు సంతోష్, మల్లాడి తిరుపతి రెడ్డి, వీరబోయిన రవి, బైరి సునీల్, లింగారెడ్డి, రవి, స్వర్ణలత, రావుల శ్రీకాంత్, అలాగే హసన్‌పర్తి పోలీస్ సిఐ చేరాలు, ఎస్సై రవి, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం





**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోఅమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు హన్మకొండ, వర్ధన్నపేట నియోజకవర్గం శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు,వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహేత్ బాజ్ పాయి, ఎన్.డి.పి.సి.ఎల్ సి. యం.డి వరుణ్ రెడ్డి,ఎస్. సి.సి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు, కర్నల్ రవి,డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ. వి శ్రీనివాస్ రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు ‘శోక్ శ్రస్తే చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవ కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహానుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం. జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో శాసన సభ్యులు, పోలీసులు, అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గోని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

# నిండు గర్భావతిని కుల దురహంకార హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**కులాంతర వివాహ రక్షణ చట్టం తీసుకురావాలి**

**కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్**



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

ఈరోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరై మాట్లాడుతూ ఆసిఫాబాద్ కొమరం భీమ్ జిల్లా దాహేగాం మండలం గేర్రె గ్రామంలో జరిగిన కుల దుహంకార హత్యను జిల్లా కలెక్టర్. ఎస్పీ సందర్శించాలి రాణి కుటుంబానికి అండగా ఉండాలి. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం గేర్రె గ్రామంలో తన కుమారుడు గిరిజన యువతిని కులాంతర వివాహం చేసుకున్నాడని కోడలు 9 నెలల నిండు గర్భావతి తలండి శ్రావణి రాణిని అత్యంత క్రూరంగా హత్య గావించిన శివార్ల సత్తయ్యను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ డిమాండ్ మంద సంపత్ మాట్లాడుతూ తలండి శ్రావణి రాణి ఎదురు ఇంట్లో ఉంటున్న శివార్ల శేఖర్ ను ఏడాది క్రితం కులాంతర వివాహం చేసుకుంది తన కుమారుడు శేఖర్ శ్రావణి రాణిని వదిలేసి రావాలని ఆమె ఒక గిరిజన మహిళా కులం తక్కువ మహిళ కాబట్టి తక్షణమే వదిలేయాలని పలుమార్లు కొడుకును బెదిరించాడు అయినా ప్పటికీ శేఖర్ శ్రావణి రాణితోటే ఉంటూ ఆమె తల్లి గారిఇంట్లోనే నివాసం ఉంటున్నారు శ్రావణి రాణి కుటుంబ సభ్యులు లేని సమయంలో చూసిన శేఖర్ తండ్రి సత్తయ్య అత్యంత క్రూరంగా గొడ్డలితో నరికి చంపాడు నిండు గర్భవతి అనే కనీస మానవీయ కోణాన్ని కూడా విస్మరించి హత్యగావించాడు తెల్లారితే డెలివరీ అయ్యి మగ బిడ్డకు జన్మను ఇచే సమయంలో రెండు ప్రాణాలను బలిగొన్న సత్తయ్య కుటుంబం పై %ఎ,ర్% అట్రసిటీ కేసు నమోదు చేయాలనీ శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్రంలో కుల దురహంకారహత్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నప్ప టికీ రేవంత్ రెడ్డి సర్కార్ కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయడంలో ఘోరంగా విఫలమవుతుందని అన్నారు కుల దురహంకార హత్యలన్ని ప్రభుత్వ హత్యలుగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు ఆమెను హత్య చేసిన సత్తయ్య తన కుమారుడు కుమార్ కోడలు కవిత ఈ హత్యలో పాత్రధారులందరిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు కులాంతర వివాహిత రక్షణ చట్టం చేయడం ద్వారా కుల దురహంకారహత్యలను నివారించడానికి ప్రయత్నించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కుల దూరహంకారహత్యను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని అన్నారు శ్రావణికి కుటుంబానికి న్యాయం జరిగే వరకు కె వి పేస్ ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తుందని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో కెవిపిఎస్ ఉమ్మడిజిల్లా మాజీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద మల్లేశం టీ ఉప్పలయ్య సిఐటియు జిల్లా నాయకులు ఆలకుంట మల్లయ్య, కె.వి.పి.ఎస్ జిల్లా నాయకులు రేణిగుంట్ల చందర్ ఐత మారుతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**


**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ - 2047” సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 వ తేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి జిల్లా ప్రజలు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ కోరారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఫ్రెండ్లీ పోలీసింగ్ చట్టాన్ని గౌరవించే వారికే





**చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదు : సీఎం రేవంత్‌రెడ్డి**

**పోలీస్ అమరవీరులను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు**

**విధి నిర్వహణలో అమరులైన పోలీస్ కుటుంబాలను పరామర్శించారు**

**నిజామాబాద్‌లో విధి నిర్వహణలో వీర మరణం చెందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి జాబ్, 300 గజాల ఇంటి స్థలం ప్రకటించారు**

**పోలీస్ సురక్ష రూపొందించిన "అమరులు వారు" పుస్తకాన్ని ఆవిష్కరించారు**

**జై భీమ్ న్యూస్, (హైదరాబాద్) :**

వామపక్ష తీవ్రవాద భావజాల ఉద్యమాల్లో ఉన్న అజ్ఞాత నాయకులు జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే తప్ప, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజల భద్రత, శాంతిని పరిరక్షిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆకాంక్షించారు. "పోలీసు అమరవీరుల సంస్మరణ దినం" సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖ గోషామహల్‌లో నిర్వహించిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులను స్మరిస్తూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాల సభ్యులను పరామర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ, విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు, పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఇటీవలి కాలంలో కొందరు కీలక మావోయిస్టు నాయకులు లొంగిపోయిన అంశాన్ని ప్రస్తావిస్తూ మిగిలిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. "పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టాల్సి వచ్చినా వెనుకడుగు వేయరు. నెత్తురు చిందుతున్నా మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం కత్తి మీద సాము వంటిదే. పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, వీఐపీల రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు అని చెప్పారు. మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మా ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక చర్యలను చేపట్టింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేశాం చెప్పారు. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం అని తెలిపారు. విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్లలోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.అని తెలిపారు.తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్‌గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు 2 కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది అని తెలిపారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 191 మంది పోలీసు సిబ్బంది, తెలంగాణలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారు. 3 రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారు. భర్త ప్రమోద్‌ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. 1 కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ వేతనంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం అని అన్నారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా, పోలీస్ సంక్షేమం నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం అని అన్నారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించింది. అలాగే, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందింది. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే అని అన్నారు. ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించారు. పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను. పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలు పాటించడం పోలీసింగ్ కు మూల స్థంభాలు. ఇవే సమాజాన్ని పోలీసులకు దగ్గరికి చేయడంతోపాటు పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాయి. సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ మోడల్‌ను అనుసరించాలి.." అని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, ఆయా విభాగాలకు చెందిన ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పోలీసు సురక్ష రూపొందించిన "అమరులువారు" పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# చదువుల తల్లి కృషి అద్భుతం

**ఏసీపీ ప్రశంసించిన కనిస్టేబుల్ ఉమా విజయం**

**కానిస్టేబుల్‌గా ప్రారంభించి సచివాలయంలో ఫైనాన్స్ విభాగంలో ఉద్యోగం సాధించిన ఉమా విజయం**

**జై భీమ్ న్యూస్ (షాద్‌నగర్)**

పట్టుదల, కృషి, చదువు పట్ల అంకితభావం ఉంటే లక్ష్యాన్ని చేరుకోవడం అసాధ్యం కాదని నిరూపించింది కేశంపేట పోలీస్ స్టేషన్లో పనిచేసే కానిస్టేబుల్ గలినేని ఉమా. గ్రూప్%-%2 పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించి రాష్ట్ర సచివాలయంలో ఫైనాన్స్ విభాగంలో ఉద్యోగాన్ని సాధించింది. సాధారణ కుటుంబానికి చెందిన ఉమా, ఒక పరిశ్రమలో పనిచేసే యాదయ్య కుమార్తె. ఎమ్మెస్సీ వరకు చదివిన ఆమె 2018లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికై విధుల్లో చేరింది. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడంలోనూ, చదువులోనూ సమతుల్యత పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగిన ఉమా ఈ విజయాన్ని సాధించింది. ఉమా విజయాన్ని షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ అభినందించారు. మంగళవారం ఉమాను శాలువాతో సత్కరిస్తూ ఆయన మాట్లాడుతూ ఎ ఆర్థిక పరిస్థితులను అధిగమించి, పోలీసు సేవలో కొనసాగుతూనే గ్రూప్%-%2లో విజయాన్ని సాధించడం నిజంగా స్ఫూర్తిదాయకం. ఉమా వంటి మహిళలు యువతకు ఆదర్శం. భవిష్యత్తులో గ్రూప్%-%1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత అధికారి కావాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారు. సిఐ నరహరి, ఇతర పోలీసు అధికారులు, సహచర సిబ్బంది ఉమాను అభినందించి ఆమె విజయాన్ని ప్రశంసించారు.




# భీమవరం డీఎస్పీ జయసూర్యపై నివేదిక

**తరచూ సివిల్ వివాదాల్లో తలదూర్చడంపై ఆగ్రహం**

**ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిని డిప్యూటి సిఎం పవన్**

**అమరావతి,అక్టోబర్ 21(జై భీమ్ న్యూస్):**

భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. సివిల్ తగాదాల్లో తలదూరుస్తున్న డిఎస్పీపై నివేదిక ఇవ్వాలని ఎస్పీని ఆదేశించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు.అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. ఇలాంటి వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీకి పవన్ కళ్యాణ్ ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.



# అయోడిన్ కలిగిన ఉప్పు వాడకం అవసరం

**డిఎంహెచ్‌ఓ డా. అప్పయ్య**






**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

గ్లోబల్ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినం సందర్భంగా మంగళవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోచమ్మకుంటలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య మహిళా క్లినిక్‌కు వచ్చిన మహిళలు, స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అయన మాట్లాడుతూ ఎ ప్రతి కుటుంబం అయోడిన్ కలిగిన ఉప్పును మాత్రమే వాడాలి. అయోడైజ్డ్ ఉప్పు వాడడం ద్వారా అయోడిన్ లోపం కారణంగా కలిగే గోయిటర్, మానసిక మరియు శారీరక అభివృద్ధి లోపాలను నివారించవచ్చు అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న గ్లోబల్ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐడీడీఎస్ నియంత్రణకు అవగాహన కల్పించేందుకు ఎఎన్ఎంలు, ఆశాలు, ఎడబ్ల్యూడబ్ల్యూలు, ఐసిడిఎస్ సిబ్బంది, పాఠశాలలు, పంచాయతీ రాజ్ సంస్థలు (పిఆర్ఐ) సహకారంతో గ్రామస్థాయిలో సెన్సిటైజేషన్, ఆరోగ్య విద్యా శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ఉప్పు పరీక్ష కిట్లతో అయోడైజ్డ్ ఉప్పు ఉనికి, దాని ప్రయోజనాలు ప్రజలకు చూపించారు. అయోడిన్ ఉన్న ఉప్పు వినియోగాన్ని ప్రోత్సహించాలని అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లను డాక్టర్ అప్పయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) డాక్టర్ ఇక్తదార్ అహ్మద్, డాక్టర్ దీప్తి (పోచమ్మకుంట వైద్యాధికారి), శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

**త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం**



**జై భీమ్ న్యూస్ (హసన్‌పర్తి)**

దీపావళి పండుగను పురస్కరించుకుని దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి అనే నినాదంతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక, హుజూరాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట పరిధిలో భగవద్గీత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచార వాహనం ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రజల్లో జ్ఞాన దీపాన్ని వెలిగించే ఆధ్యాత్మిక సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఇందూ జ్ఞాన వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ ఎ గురువు తన జ్ఞానాగ్నితో శిష్యుల మనసులో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగమార్గంలో నడిపిస్తాడు. దీపావళి రోజున ఇంటి లోపల వెలిగించే దీపం జ్ఞానాగ్నిగా, ఇంటి బయట వెలిగించే దీపం విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తికి ప్రతీకగా ఉంటుంది. దీపావళి పండుగ యొక్క ఈ లోతైన ఆధ్యాత్మిక అర్థాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆచరిస్తే అది నిజమైన జ్ఞాన సాంప్రదాయంగా మారుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి, సభ్యులు రవీందర్ రెడ్డి, శ్రీదేవి, నక్షత్ర, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాఫ్రికాలో కామారెడ్డి వాసి అనుమానాస్పద మృతి

**కామారెడ్డి,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

దీపావళి రోజు దక్షిణాఫ్రికాలో తెలంగాణ వాసి మృతిచెందాడు. కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌కు చెందిన బత్తుల శ్రీనివాస్ (32) అనుమానాస్పదస్థితిలో మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. భిక్కనూర్‌కు చెందిన బత్తుల శ్రీనివాస్ కొన్నేళ్ల క్రితం ఉపాధి కోసం దక్షిణాఫ్రికాకు వలస వెళ్లాడు. అక్కడ బోరింగ్ డ్రిల్లర్, డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే సోమవారం నాడు చెట్టుకు వేలాడుతూ విగతజీవిగా ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. దీంతో తెలంగాణలోని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. తమ కొడుకు మృతిపై అనుమానాలు ఉన్నాయని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా, మృతునికి భార్య నవిత, కూతురు లాస్య, కొడుకు నిహాల్ ఉన్నారు.

# పాంథర్స్ టైక్వాండో అకాడమీ అథ్లెట్లకు 21 బంగారు పతకాలు

**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్రలోని బెంగళూరు మహా నగరంలో కోరమంగళ ఇండోర్ స్టేడియంలో 12-10-2025న జరిగిన కర్ణాటక రాష్ట్ర టైక్వాండో టోర్నమెంట్-2025 ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో బెంగళూరులోని కె.ఆర్. రోడ్‌లోని పాంథర్స్ టైక్వాండో అకాడమీ (రి) అథ్లెట్లు (విద్యార్థులు) జి4 విభాగంలో మొత్తం 21 స్వర్ణాలు, 10 రజతాలు మరియు 15 కాంస్య పతకాలను గెలుచుకున్నారని కోచ్ సతీష్ కుమార్.ఎస్ తెలిపారు.




## పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌కి వినతి పత్రం అందజేసిన జిల్లా యూత్ అధ్యక్షుడు దిలీప్ రాజ్



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

నమస్తే తెలంగాణ దినపత్రిక, తెలుగుస్క్రైబ్ ఛానల్ అసత్యాలను, సత్యాలుగా ప్రచారం చేస్తూ ఆధారాలు లేకుండా ఈ విధమైన నిరోధారమైన ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకుల మీద ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పుడు వార్తలను ప్రచురిస్తూ ఉద్దేశపూర్వకంగా తమపై తమ పార్టీ నాయకుల కుటుంబాలపై అలాగే పోలీస్ అధికారుల మీద ఈ పత్రికలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయి. వీరి దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే పోలీసుల ముందు పెట్టండి మేము ఏ చర్యల కైనా సిద్ధం అని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి వీరిపై తగు చర్యలు తీసుకోవాలని నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ కి వినతిపత్రం అందజేసిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే.ఆర్ దిలీప్ రాజ్.

## గ్రూప్-1 ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే నాయిని





**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ.జీ.పి.ఎస్.సి) విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో హనుమకొండ జిల్లాకు గర్వకారణంగా నిలిచిన అభ్యర్థులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రూప్-1లో ప్రతిభను చాటిన బండారి అన్వేష్ (డీ.ఎస్.పి), సంఘాల జశ్వంత్ రాజ్ (డి.ఎస్.పి), పోతరాజు పవన్ (మునిసిపల్ కమిషనర్) లను ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు చెందిన మేధావులు అత్యున్నత పోటీ పరీక్షల్లో విజయం సాధించడం గర్వకారణం. ఇది యువతకి స్ఫూర్తిదాయకం. భవిష్యత్ లో యువతి యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షలలో నియోజకవర్గం నుంచి విజయం సాధించాలని అభిలాషించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువతకు అవకాశాలు విస్తరిస్తున్నాయి. ఉద్యోగ నియామక పత్రాలను సీఎం చేతుల మీదుగా అందుకోవడం మరింత గౌరవమైన విషయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పేద ప్రజలకు న్యాయం అందేలా,సమాజ అభివృద్ధికి పాటు పడాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రంలో కొత్తగా 7 డయాలిసిస్ కేంద్రాలు

**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**అమరావతి,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో కొత్తగా 7 ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం 232 డయాలసిస్ కేంద్రాలు పని చేస్తుండగా.. కొత్తగా రానున్న కేంద్రాలతో కలిపి వీటి సంఖ్య 239కి చేరుతుందన్నారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిన్ ప్రోగ్రాం కింద కొత్త డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు కానుండగా.. ఒక్కొక్క కేంద్రంలో రూ.75 లక్షల విలువ చేసే రక్త శుద్ధి యంత్రాలు, పరికరాలు ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. కొత్తగా విజయనగరం జిల్లా ఎస్.కోట, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, నెల్లూరు జిల్లా జిల్లా వెంకటగిరి, బాపట్ల జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్‌సీ ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. ప్రతి కేంద్రంలో రోజూ 3 సెషన్ల ద్వారా 15 మందికి రక్తశుద్ధి చేయనున్నారని వెల్లడించారు.

## బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రం సమస్యలపై ఆరా

**జూబ్లీహిల్స్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటన**



**హైద్రాబాద్ (జూబ్లీహిల్స్) జై భీమ్ న్యూస్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బస్తీ దవాఖానను సందర్శించి వైద్య సిబ్బంది, రోగులతో మాట్లాడారు. దవాఖానలో అందుతున్న సేవలు, పేషంట్లకు ఎదురవుతున్న ఇబ్బందులు, ఔషధాల సరఫరా, సిబ్బంది కొరత వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. తర్వాత సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు అక్కడి చిన్నారులతో కాసేపు ముచ్చటించి, వారి ఆరోగ్యం, పోషకాహారం అందుబాటు వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆరా తీసి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్శనలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖాన సందర్శన



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక సందర్భంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ , బస్తీ దవాఖాన ను సందర్శించి పేషంట్స్, వైద్యుల సమస్యలపై ఆరా తీసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,అనంతరం పక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రం సందర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు. పిల్లలతో కాసేపు ముచ్చటించిన ఎర్రబెల్లి దయాకర్ రావు అంగన్వాడీ కేంద్రం లో సమస్యలపై ఆరా తీసిన ఎర్రబెల్లి దయాకర్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని. ఒరిగిందేమీ లేదని హేద్దావ చేశారు. ఉప ఎన్నికల్లో విజయం ఖాయమని బిఆర్ఎస్ విజయం ఖాయమని తెలిపారు.

## నేడు సదర్ ఉత్సవ వేడుకలు

**నారాయణగూడ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

వాహనదారులకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక సూచన చేశారు. సదర్ ఉత్సవ మేళా సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. నారాయణగూడలోని వైఎంసిఎ దగ్గర బుధవారం రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు సదర్ ఉత్సవ మేళా జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ అమల్లో ఉంటాయని వెల్లడించారు. రామ్‌కోటి, లింగంపల్లి, నారాయణగూడ, బర్కత్‌పురా, విజయనగరం, హిమాయత్‌నగర్ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు తాత్కాలికంగా మళ్లింపులు చేపట్టనున్నట్లు తెలిపారు. సదర్ మేళాకు వచ్చే వారు తమ వాహనాలను కేశవ మెమోరియల్ కళాశాల మైదానంలో పార్క్ చేయాలని పోలీసులు సూచించారు. వాహనదారులు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించుకోవాలి- ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కలెక్టర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీఓ నాయకులు



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

ఈ రోజు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఐఏఎస్ ని టీ.ఎన్ జీ.ఓ. నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు లో క్రియాశీలక పాత్ర పోషించే గెజిటెడ్ అధికారులు జిల్లా ను ముందు వరుసలో ఉంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ.ఎన్.జీ.ఓ అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్ , కార్యదర్శి డాక్టర్.ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వరరావు, మేన శ్రీను, సంజీవరెడ్డి, భాను ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కోల రాజేష్ కుమార్, బాలరాజు, రవీందర్ సింగ్, నవీన్, కోశాధికారి రాజేష్ కుమార్, మాధవరెడ్డి,రఘుపతి రెడ్డి, జయంతి హాజరు అయ్యారు.

## తెలంగాణ రైజింగ్-2047 సిటిజన్ సర్వేలో పాల్గొనండి

**ఈనెల 25తో ముగియనున్న సర్వే జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని,ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అండిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.భారత దేశ స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్బంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని ఆ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana. gov.in /telanganarising అనే వెబ్సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు ,సూచనలను అందించాల్సింగా కోరారు.

## కన్నారావుపేట గ్రామంలో దీపావళి సందర్భంగా మహిళల ప్రత్యేక పూజలు

**వరంగల్ జిల్లా (నల్లబెల్లి) జై భీమ్ న్యూస్**



దీపాల పండుగ సందర్భంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేట గ్రామంలో మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటా దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని ఆరాధించారు. గ్రామ దేవతలకు పాలు, పండ్లు, పూలతో పూజలు సమర్పించి కుటుంబ సుఖశాంతులు, ఐశ్వర్యం కురవాలని ప్రార్థనలు చేశారు. మహిళలు కొత్త బట్టలు ధరించి సాంప్రదాయ అలంకారాలతో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చారు. ఇంటి ఆవరణల్లో రంగోలీలు వేసి, నూనె దీపాలతో వెలుగులు నింపారు. పిల్లలు పటాసులు పేల్చి ఆనందోత్సాహంతో మురిసిపోయారు. గ్రామంలోని యువతులు, చిన్నారులు కలిసి దీపావళి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు పండుగ సాంప్రదాయాలను వివరించి, పాత సంస్కృతిని కొనసాగించాలని యువతను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాందారి విద్యా సాగర్, భాజపా మండల నాయకులు అశోద శరత్ కుమార్, గ్రామ ప్రముఖులు బూర ఉమా సురేష్, సుకన్య అనిల్, విజయ రంజిత్, యమున సంతోష్, ఎల్లమ్మ, అద్వైత, రుద్రాన్, అమూల్య, భవిత్ శ్రీ, శ్రీయాన్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులను ఆదుకునేందుకు పటిష్ట కార్యాచరణ : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**పాలేరు నియోజకవర్గంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు**

**తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఉపేక్షించేది లేదు**

జై భీమ్ న్యూస్ (ఖమ్మం)

పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుంది. ప్రస్తుత వానాకాలం సీజన్ 2025 లో మొట్టమొదటి సిసిఐ కేంద్రాన్ని పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం కురిసిన అతి భారీ వర్షాలు కారణంగా దిగుబడి తగ్గిపోయింది. పత్తి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిసిఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేందుకు కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు . ఈరోజు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం గోల్ తండలో శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి.లక్ష్మీ బాయి , మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు , జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్ , ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు , ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ , డిసిసిబి డైరెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది. రైతులకు పత్తిపై మద్దతుధర గిట్టుబాటు అవడం లేదని, దీని మద్దతుధర పెంచాలని రాబోయే పార్లమెంటు సెషన్ లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ పత్తి మద్దతు ధర పెంచే విషయంపై చర్చను లేవదీసి, ధర పెంపునకు కృషి చేస్తాము. తేమ పేరుతో రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. ప్రతి సిసిఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కమిటి ఏర్పాటు చేశాము. రైతులకు ఎవరైనా అన్యాయం చేయాలని చూస్తే స్థానిక కమిటీ చర్యలు తీసుకుంటుంది. ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశాము. రైతుల పొలాల వద్ద తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలి. ఇంటి వద్దే ఆన్ లైన్ లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించడం జరిగింది. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటాము అని చెప్పారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువద్దు : అదనపు డిసిపి రవి






వరంగల్ జై భీమ్ న్యూస్

శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రజలు ఎప్పటికీ మరవకూడదని అదనపు డిసిపి రవి పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని మంగళవారం పోలీసులు క్రొవ్వొతుల ర్యాలీని నిర్వహించారు. అశోక జంక్షన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వరకు కొనసాగి, అక్కడి అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన అదనపు డిసిపి రవి మాట్లాడుతూ "నక్సలైట్ల చేతుల్లో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు వృథా కావు. వారి వల్లే నేడు ప్రశాంత వాతావరణం నెలకొంది అని అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు, స్మారక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపిలు సురేష్, ప్రభాకర్ రావు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, జాగృతి కళాబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ సంరక్షకులు పోలీసులు

## అమరవీరుల దినం సందర్భంగా హృదయపూర్వక నివాళి



ప్రజల భద్రత కోసం, సమాజం కోసం, దేశం కోసం నిరంతరం మేల్కొని కాపలా కాస్తున్న వారు ఎ పోలీసులు. ప్రపంచం నిద్రలో ఉన్నా వీరు మాత్రం రాత్రంతా మేల్కొని, మన ప్రశాంత నిద్రకు కాపలాదారులుగా నిలుస్తారు. ఎండైనా వానైనా, పగలైనా రాత్రైనా, సెలవైనా పండుగైనా తేడా లేకుండా "డ్యూటీ" అనగానే వీరి ప్రాణం కూడా పణంగా పెట్టే ధైర్యసాహసాల ప్రతిరూపాలు ఎ మన తెలంగాణ పోలీస్ సిబ్బంది.

**త్యాగం వెనుక ఉన్న మానవత..**

పోలీసు అంటే కేవలం కఠినత్వం కాదు. వారి గుండెల్లోనూ తల్లిదండ్రి ప్రేమ, సోదర సోదరీ భావం, మానవత్వం నిండిపోయి ఉంటుంది. కానీ విధి అనే పిలుపు వచ్చినప్పుడు, పిల్లల ముఖం కూడా చూడకుండానే, ఇంటి పండుగలు వదిలి, వారే మన భద్రత కోసం క్షణం ఆలస్యం చేయకుండా ముందుకు సాగిపోతారు. కుటుంబసభ్యుల కన్నీళ్లు, భార్యాభర్తల ఎదురుచూపులు, పిల్లల చిన్న మనసులో తండ్రి తల్లి కోసం తపన ఇవన్నీ వారి జీవితంలో భాగమే. అయినా సమాజం సుఖంగా ఉండాలనే తపనతో వారు ప్రతి క్షణం విధి నిర్వహణలో కరిగిపోతుంటారు.

**అమరవీరులకు శత శత నమస్సులు**

**అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినం..**

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి మన భద్రతకు బలమైన గోడగా నిలిచిన వీర పోలీస్ అమరవీరుల స్మృతిదినం ఇది. వారి త్యాగం మాటల్లో చెప్పలేనిది. వారు లేని కుటుంబాల్లో ఖాళీని ఎవ్వరూ భర్తీ చేయలేరు, కానీ వారి సేవలు, త్యాగం ప్రతి భారతీయుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

**కరోనా కాలంలో పోలీసుల అద్భుత సేవ..**

ప్రాణాలు ముప్పులో ఉన్నా, మాస్కులు, శానిటైజర్లు మాత్రమే ఆయుధాలుగా, ప్రజల ప్రాణాలను రక్షించడంలో ముందు వరుసలో నిలిచినవారు పోలీసులు. ఆయాసం లేకుండా, భయం లేకుండా రాత్రింబగళ్లు విధుల్లో నిలిచి ప్రజలకు జీవం పోసిన సేవకులు వీరే.

**వృత్తి నిబద్ధతకు మాదిరి..**

పోలీసు ఉద్యోగం అంటే గడియారం కొట్టే పని కాదు. ఇది 24 గంటల సేవ, బాధ్యతతో కూడిన జీవితం. ప్రమాదం ఎదురైనప్పుడే కాదు, శాంతి నిలిపే రోజుల్లోనూ వారి బాధ్యత, నిబద్ధత మనందరికీ స్ఫూర్తి.

**మనస్ఫూర్తిగా సలాం..**

పోలీసులు లేని సమాజం అంటే చీకటిలో దారి లేని మార్గం వంటిది. వారి త్యాగం, ధైర్యం, కర్తవ్యపరత మనకు భద్రత అనే వరం ఇచ్చాయి. మన జీవితాలు సురక్షితంగా ఉండేందుకు వారు చేసిన త్యాగం ఎప్పటికీ మర్చిపోలేం.

సలాం పోలీసన్న! జై హింద్!

మీ అనిల్ కాందారి

క్రైమ్ అండ్ స్టాఫ్ రిపోర్టర్

## భక్తుల సౌకర్యార్థం భోత్తలకుంటలో ముళ్లపొదలు తొలగించిన కాంగ్రెస్ కార్యకర్తలు



జై భీమ్ న్యూస్ (హాసన్‌పర్తి)

నాగపంచమి సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు భోత్తలకుంట రోడ్డుపై ఉన్న ముళ్లపొదలను తొలగించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ పరిధిలోని హాసన్‌పర్తి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో ముళ్లపొదల తొలగింపు పనులు చేపట్టారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసేందుకు నాయకులు ప్రత్యక్షంగా పాల్గొని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జన్ను రవీందర్, పుల్ల రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, తాళ్ల మధు, పెద్దమ్మ సురేష్, బిగుళ్ల సురేష్, వీసం పాపిరెడ్డి, వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ (పురుషులు, మహిళలు) పోటీల కోసం కే.యూ జట్టు ఎంపిక



జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)

అక్టోబర్ 24 నుంచి 31 వరకు పంజాబ్‌లోని భటిండా గురు కాశీ యూనివర్సిటీలో నిర్వహించనున్న "అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ (పురుషులు, మహిళలు) పోటీల" కోసం విశ్వవిద్యాలయ జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలో ఎఇండియన్ రౌండ్ (పురుషులు): నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన టి. సునీల్ కుమార్, రీకర్వ్ రౌండ్ (పురుషులు): హనంకొండ కాకతీయ డిగ్రీ కాలేజీకి చెందిన బి. గంగరాజు, తొర్రూరు సమతా డిగ్రీ కాలేజీకి చెందిన చి. త్రిశూల్, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన ఈ. ఆనంద్, కే. అశ్విత్ దొరబీ రీకర్వ్ రౌండ్ (మహిళలు): వరంగల్ సి.కే.ఎం. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి చెందిన తన్వీర్ కౌసర్,కాంపౌండ్ రౌండ్ (మహిళలు): వరంగల్ పద్మావతి డిగ్రీ కాలేజీకి చెందిన మన్సురహ హసిభా, ఈ బృందానికి కోచ్-కమ్-మేనేజర్‌గా హనంకొండ న్యూ సైన్స్ డిగ్రీ కాలేజీ వ్యాయామ అధ్యాపకులు పి. రాజేష్ వ్యవహరిస్తారు.

# బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రం సమస్యలపై ఆరా

**జూబ్లీహిల్స్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటన**



హైద్రాబాద్ (జూబ్లీహిల్స్) జై భీమ్ న్యూస్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బస్తీ దవాఖానను సందర్శించి వైద్య సిబ్బంది, రోగులతో మాట్లాడారు. దవాఖానలో అందుతున్న సేవలు, పేషంట్లకు ఎదురవుతున్న ఇబ్బందులు, ఔషధాల సరఫరా, సిబ్బంది కొరత వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. తర్వాత సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు అక్కడి చిన్నారులతో కాసేపు ముచ్చటించి, వారి ఆరోగ్యం, పోషకాహారం అందుబాటు వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆరా తీసి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్శనలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగం మరువలేనిది

**ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్**

**అమరావతి,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులు అర్పిస్తూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వీర పోలీసు సైనికులకు హృదయపూర్వక నివాళులు ఆర్పిస్తున్నాను అని ఆ పోస్టులో తెలిపారు. శాంతి, భద్రతల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు సిబ్బందికి అభినందనలు.. పోలీసుల త్యాగం, సేవ తర తరాలను ప్రేరేపిస్తోంది అన్నారు. ప్రజా భద్రత, చట్టం, శాంతి పరిరక్షణలో అప్రతిహతంగా పోలీసులు పని చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ రాసుకొచ్చారు. ఇక, క్రైమ్ రేటు తగ్గించడంలో పోలీసుల చేపట్టే ప్రణాళిక, ప్రజా ముఖ్య దృష్టి కోణం ప్రశంసనీయం అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. విధుల పట్ల అంకితభావంతో పని చేసే పోలీసుల త్యాగాన్ని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ఆస్తికోసం అన్నదమ్ముల పంచాయితీ

**మూడ్రోజులుగా ఇంటిముందే తండ్రి శవం**

**పల్నాడు,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

ఆస్తి పంచాయితీలో మర్యాదలు మరచిన అన్నదమ్ములు తండ్రి అంత్యక్రియలు చేయకుండా శవాన్ని ంటిముందే పెట్టేశారు. పోలీసులు, అధికారులు నచ్చచెప్పినా వినలేదు. అనారోగ్యంతో తండ్రి మృతి చెందగా,అంత్యక్రియలు చేయాల్సిన కుమారులు మొండికేశారు. ఆస్తి పంపకాలు జరిగితే తప్ప దహన సంస్కారాలు చేయబోమని తేల్చి చెప్పారు. గ్రామ పెద్దలు, పోలీసులు నచ్చజెప్పినా ముందుకు రాలేదు. దీంతో మూడు రోజులుగా తండ్రి మృతదేహం ఇంటి ముందే పెట్టుకొని ఉన్నారు. ఈ అమానవీయ ఘటన పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం పాత సొలస గ్రామంలో చోటుచేసుకుంది. పాత సొలస గ్రామానికి చెందిన గువ్వల పెద్ద ఆంజనేయులు(85) మృతి చెందడంతో కొడుకుల మధ్య ఆస్తి పంపకాల తగాదా వచ్చింది. 20 ఎకరాల పొలం సంపాదించారు. ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పదేళ్ల క్రితం భార్య చనిపోయింది. పెద్దకుమారుడు నాగేశ్వరరావు కులాంతర వివాహం చేసుకొని తెలంగాణలో ఉంటున్నాడు. చిన్నకుమారుడు భార్యతో కలిసి ఊర్లోనే నివాసం ఉంటున్నాడు. చిన్న కొడుకు వద్దే ఉంటున్న ఆంజనేయులు అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాగేశ్వరరావు గ్రామానికి వచ్చి.. ఆస్తిలో తన వాటా తనకు ఇవ్వాలని, అప్పుడే అంత్యక్రియలు జరుగుతాయని మొండికేశాడు. గతంలో రెండెకరాలు ఇచ్చామని, అన్ని బాధ్యతలు తాను చూశాను గనక.. ఇంకా ఇవ్వలేమని చిన్నకుమారుడు తేల్చి చెప్పాడు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య వివాదం జరిగి అంత్యక్రియలకు తీసుకెళ్లాల్సిన మృతదేహాన్ని.. ఇంటి ముందే నిలిపివేశారు. మూడు రోజులుగా గ్రామంలోని పెద్దలు సర్దిచెబుతున్నా సమస్య పరిష్కారం కాలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి వెళ్లి అంత్యక్రియలు నిర్వహించకపోతే.. తామే మృతదేహాన్ని పంచాయతీకి అప్పగిస్తామని హెచ్చరించినా ఫలితం లేకపోయింది. ఆస్తికోసం తండ్రికి అంత్యక్రియలు నిర్వహించకుండా కుమారులు మానవత్వాన్ని మంటగలిపారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

# గూగుల్ రాకతో విశాఖకు మహర్దశ

**ఏలూరు,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

ఏపీకి ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ రాకతో గ్లోబల్ కనెక్టివిటీ కేంద్రంగా విశాఖపట్నం మారనుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలులో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లు ప్రత్యేక దృష్టి సారించి గూగుల్‌ను ఏపీకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఏఐ హబ్, డేటా సెంటర్ ద్వారా ఐటీ రంగంలో ఏపీ శరవేగంగా దూసుకెళ్లేందుకు దోహదపడుతాయన్నారు. రాష్ట్ర ఐటీ రంగాన్ని మలుపుతిప్పే గేమ్ ఛేంజర్‌గా నిలవనున్న ఈ డేటా సెంటర్.. ఏపీని 12 దేశాలకు అనుసంధానం చేయనుందని అన్నారు. ఇక్కడ డేటా స్టోరేజీతో పాటు ఏఐ ఆధారిత అప్లికేషన్స్‌ను ప్రాసెస్ చేసేందుకు అవసరమైన కంప్యూటింగ్ సదుపాయాలను సమకూర్చనుందన్నారు. రాబోయే రోజుల్లో డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏర్పాటయ్యే కంపెనీలతో పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కలిగే అవకాశముందన్నారు.

# తిరుమలలో కుండపోత వర్షం

**అధికారులతో చర్చించిన అదనపు ఇవో**

**తిరుమల,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

తిరుమలలో కుండపోత వర్షంతో భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. దీనికితోడు చలి కూడా తోడయ్యింది. ఈక్రమంలో భారీ వర్షాలకు భక్తులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా అధికారులతో అదనపు ఇవో వెంకయ్య చౌదరి చర్చించారు. వర్షం కురుస్తున్న సమయంలో భక్తులకు వేడివేడిగా అన్న ప్రసాదాలు అందించేందుకు సమయానుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో క్యూలైన్లు బయటకు రాకుండా ఉన్న మౌలిక సదుపాయాలు సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. దీనికి అనుగుణంగా ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ తగ్గింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తద్వారా సర్వదర్శనం భక్తులు త్వరగా నారాయణగిరి షెడ్లకు చేరుకోవడానికి వీలుంటుందన్నారు. భారీ వర్షాలకు కొండ చరియలు, చెట్లు విరిగిపడితే ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు జేసీబీల ద్వారా తొలగించాలన్నారు. తిరుమలలో నిర్ణీత ప్రమాణాలతో భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ చర్యలు తీసుకోవాలని తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు.వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, తితిదే అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. డిజాస్టర్ రెస్పాన్సివ్ టీమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేసి చీఫ్ ఇంజినీర్ నేతృత్వంలో విపత్తు స్పందన చర్యలు చేపట్టాలన్నారు. అందులో భాగంగా పురాతన గోపురాలు, కట్టడాల దృఢత్వం, సంరక్షించే చర్యల్లో భాగంగా ఒక సంస్థాగత విభాగం ఉంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బంగాళా ఖాతంలో అల్పపీడనం

**తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వర్షాలు**

**హైదరాబాద్,అక్టోబర్ 21(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇవాళ ఉదయం అల్పపీడనంగా మారిందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. బుధవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. గురువారం, శు క్రవారాల్లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని.. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జనగాం, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలతో పాటు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ వివరించింది.



# కుటుంబ పార్టీలను ఓడించాలి

**బిజెపి అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కుటుంబ పార్టీలకు ప్రజలకు బుద్ధిచెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయన్నారు. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు.మజ్లిస్ పార్టీ దోపిడీ, దౌర్జన్యాల కారణంగా నగరంలో ఎలాంటి పరిస్థితి ఉందో అందరికీ తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్తనం చేస్తోంది. అందుకే ఆ మూడు పార్టీలకు ప్రజలకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలని కిషన్‌రెడ్డి కోరారు. జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాంతం అనుకుంటాం. రోడ్లు బాగుంటాయని భావిస్తాం. కానీ.. ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు ఉంటోంది. సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు. హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. ఇక్కడి ప్రజలకు మాత్రం డ్రైనేజీ సమస్యలు, ఇతర ఇబ్బందులు మిగిలాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుస్సలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంత దారుణంగా వ్యవహరిస్తోంది.

# పార్టీ ఫిరాయించి వచ్చినోడికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారా

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోమారు ఆగ్రహం**

**జగిత్యాల,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

పార్టీ ఫిరాయించి వచ్చినోడికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారా..? అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయించినోడికి ఇప్పటికీ సభ్యత్వం లేదంటూ పరోక్షంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఏంటో అర్థం కావడం లేదు.. పార్టీ ఫిరాయించినోడు చెప్తేనే పనులు చేస్తున్నారని జీవన్ రెడ్డి అన్నారు. మొదటి నుంచి ఉన్న వారిని పట్టించుకోరా..? ఆవేదన చెందారు.మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శ్రీధర్ బాబు తన మానసిక క్షోభకు కారణమని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నన్ను మేకలా బలిచ్చారని వ్యాఖ్యానించారు. తనకు ఏ పదవులు అవసరం లేదని.. ఇకనుంచి కార్యకర్తలను కాపాడుకోవడమే తన పని అని అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్?లో ఉన్న వారిని పట్టించుకోరా అని ప్రశ్నించారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రయారిటీ ఇస్తూ, మొదటి నుంచి ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నేరుగా ఫిర్యాదు చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్?గా మారింది. సంజయ్?కి.. పదేళ్లు దోచుకున్న అనుభవం ఉందని ఆయన మాటలే వింటారా..?' అంటూ ÷ర్ అయ్యారు. తాము వలసదారులం కాదంటూ తాజాగా పార్టీలోకి చేరి పదవులనుభవిస్తున్న వారిపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి చురకలు అంటించారు. మంత్రి శ్రీధర్‌బాబు, అడ్లూరి అడ్డుకోకపోతే ఆ రోజే కథ వేరుండేదంటూ అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో మేం కౌలుదారులం కాదు.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా కింద పోరాడుతున్నానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. పార్టీలో నిజమైన కార్యకర్తలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నాయకులకు బీర్పూర్ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీల్లో పదవులు ఇస్తున్నారని విమర్శించారు. పెంబట్ల దేవాలయం తప్ప, మిగతా అన్ని కమిటీలు బీఆర్ఎస్ నేతల చేతుల్లోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. పొలాస పౌలస్తేశ్వర స్వామి ఆలయ కమిటీలో సైతం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనుచరులకు స్థానం కల్పించారని ఆరోపించారు. వలసదారులకు ప్రాధాన్యత ఇస్తూ పోతే ఇక పార్టీలో తాము ఉండి ఎందుకని ప్రశ్నించారు. మీకు ఇష్టం లేకపోతే మమ్మల్ని బయటకు వెళ్లగొట్టండని అన్నారు. తాను ఎట్టి పరిస్థితుల్లో వలసదారుల ముందు తలవంచనని అన్నారు. ఒక్కోసారి రాత్రులు నిద్ర కూడా పట్టని పరిస్థితి నెలకొందని జీవన్ రెడ్డి అన్నారు. తమను కొద్దికొద్దిగా చంపకండని అన్నారు. ఒకేసారి నరికేసే నిర్ణయమైనా తీసుకోండని ఆవేదనతో అన్నారు. వలసదారుల్లా దోచుకునే వారిమి కాదని పదవులు ఉన్న లేకపోయినా పార్టీ కోసం ప్రజల కోసం పని చేసే తత్వం తన కార్యకర్తలదని అన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. జీవన్‌రెడ్డి ఆవేదనను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

# జూబ్లీహిల్స్ ప్రచారం కోసం స్టార్ కాంపెయినర్లు

**40మంది పేర్లు విడుదల చేసిన పార్టీ**

**జాబితాలో మాజీ సిఎం కెసిఆర్ పేరు**

**హైదరాబాద్,అక్టోబర్ 21(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారం కోసం భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ తరపున మొత్తం 40 మంది స్టార్ క్యాంపెయినర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆమోదం తెలిపింది. ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ సోమ భరత్ కుమార్ ఇచ్చిన ప్రతిపాదన మేరకు.. వారికి వాహనాల అనుమతికి పాస్‌లను మంజూరు చేశారు. ఈ ఎన్నికల ప్రచారం అక్టోబర్ 18 నుంచి నవంబర్ 9 సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నది. బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయిన్ల జాబితాలో ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఈ జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేరు సైతం ఉన్నది. అలాగే, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, టీ శ్రీనివాస్ యాదవ్, వీ ప్రశాంత్ రెడ్డి, జీ జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, ఎస్ నిరంజన్ రెడ్డి ఉన్నారు. మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, వీ శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్ సైతం స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్లు టీ పద్మారావు గౌడ్, పద్మా దేవేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఎం కృష్ణ రావు, కేపీ వివేకానంద గౌడ్, డీ సుధీర్ రెడ్డి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేశం, పాడి కౌశిక్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్, బండారు లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, చింతా ప్రభాకర్ సైతం స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారు. ఎమ్మెల్సీల్లో దాసోజు శ్రవణ్, ముతా గోపాల్, శంబీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టాటా మధుసూధన్, ఎల్ రమణా, తక్కెలపల్లి రవీందర్ రావు ఉన్నారు. ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యేలు విష్ణు వర్ధన్ రెడ్డి, షకీల్ అమీర్ మొహమ్మద్, మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, షేక్ అబ్దుల్లా సోహైల్ పేర్లు సైతం ఉన్నాయి.

# నల్లగొండలో మత్తు మాత్రల దందా

**పోలీసుల దాడిలో పలువురి అరెస్ట్**

**నల్లగొండ,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

నల్గొండలో అక్రమంగా మత్తు మాత్రలు విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టయింది. ఈగల డ్రగ్ కంట్రోల్? బోర్డు అధికారుల తోపాటు నల్లగొండ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి మత్తు మాత్రలను విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్నారు.నల్లగొండ జిల్లాలో జోరుగా మత్తు గోలీల అక్రమ దందా సాగుతోంది. ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మాత్రలను విక్రయిస్తున్న ముఠాతోపాటు కొనుగులు చేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి భారీగా మత్తు మాత్రలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో తొర్రూర్ మండలం కేంద్రంలోని ఓ మెడికల్ షాపునుంచి కొనుగోలుచేసి అక్రమంగా విక్రియస్తున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. మంగళవారం నల్లగొండ పోలీసులు జరిపిన దాడిలో టాబ్లెట్లను అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ప్రధాన పెడ్లర్ మద్ జబినుల్లా, మెడికల్ షాపు ఓనర్ దారం కృష్ణసాయితోపాటు 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో 9మంది పరారీలో ఉన్నారు. వీరిపై కేసు నమోదు చరేశారు. మహ్మద్ జబీనుల్లా అనే వ్యక్తి గత కొంత కాలంగా మత్తు మాత్రలకు బానిపై కొనుగోలు, అమ్మకాలు జరుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

# పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన పొంగులేటి

**ఖమ్మం,అక్టోబర్21(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ వ్యాప్తంగా మంగళవారం నుంచి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభయ్యాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో 317 జిన్నింగ్ మిల్లులను సీసీఐ నోట్గి÷ చేసింది. ఈ నెల 24న నల్గొండ జిల్లాలో పలు సీసీఐ కేంద్రాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీం నెంబర్ 18005995779 ఏర్పాటు చేసినట్లు తుమ్మల పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# శృతి మించుతున్న సోషల్ మీడియా

### హీరోయిన్ల పెళ్లిళ్లాపై అసత్య ప్రచారాలు

సోషల్ మీడియ అప్రచారంతో ఒక్కోసారి సినీతారల జీవితాలు ప్రమాదంలో పడుతుంటాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఇది ఎతంగానో వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేదీ పట్టించుకోకుండా విమర్శకులకు దీనిని ఎంజాయ్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల తీరు కారణంగా ఇప్పుడు హీరోయిన్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సత్యమిది. ప్రజలను ఎక్కువగా ఆకర్షించేవి సినిమాలు, రాజకీయాలు. సామాజిక మాధ్యమాల వేదికగా వీటిపై చర్చకు అడ్డూ, అదుపు ఉండదు. చాలావరకూ సినిమా హీరోలు, హీరోయిన్లు వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీగా ఉంటే, జనాలు మాత్రం వాళ్ల పెళ్లిళ్లు, హనీమూన్‌లు, వారి బిడ్డల నామకరణాలతో ఊపిరి సలపని అప్‌డేట్స్‌తో బిజీగా ఉంటున్నారు. ఓ రకంగా తమ సరదా తీర్చుకోవడం తప్ప నిజానిజాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. గత కొన్నేళు ్లగా ఇవీ శ్రుతి మించిపోతున్నాయి. అందుకే పలువురు తారలు గట్టిగానే బదులిస్తున్నారు. పెళ్లికాని అగ్ర కథానాయికల్లో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో ఇటీవల ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో త్రిష కాస్త ఘాటుగానే స్పందించారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక పెళ్లయిన హీరోయిన్ గురించి అయితే, ఆమె గర్భిణి అంటూ పోస్టులు పెట్టి, నానా హంగామా సృష్టిస్తుంటారు. ఇలాంటి వ్యాఖ్యలే మరోసారి ఆమె చెవిన పడటంతో సోనాక్షి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 16నెలలకు పైగా గర్భిణిగా ఉండటం వరల్డ్ రికార్డు ఉదర భాగంపై చెయ్యి వేసి ఫొటో దిగినందుకు ఇలాంటి వదంతులు సృష్టించారు. వాటికి మా సమాధానం ఇదే' అంటూ ఈ ఫొటోను పంచుకున్నారు. తెలుగు హీరోయిన్ అంజలిది అదే పరిస్థితి. 'నాకు తెలియకుండానే ఇప్పటికి నాలుగుసార్లు పెళ్లి చేశారు. ఇప్పుడు ఐదోసారి చేస్తున్నారు. నేను కూడా సోషల్ మీడియాలో దీని గురించి విన్నాను. నేను పెళ్లి చేసుకొని వేరే ఇంట్లో ఉంటున్నట్లు రాశారు. వాళ్లకు తెలియని విషమేమిటంటే నేను అవుట్ డోర్ షూటింగ్స్‌లోనే ఎక్కువగా ఉంటున్నా. ఆ వార్తకు, నాకు ఎలాంటి సంబంధం లేదు. అది ఫేక్ న్యూస్. పెళ్ళైతే చేసుకుంటా.. కానీ ఇప్పుడు కాదు. దానికి కొంచెం టైమ్ ఉంది' అంటూ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి మృణాళ్ ఠాకూర్ ఎదుర్కొన్నట్లు తెలిపింది. 'నా స్నేహితులు, స్టైలిస్ట్ డిజైనర్లు, బంధువులు వరుసగా ఫోన్‌కాల్స్ చేసి తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుంటున్నావా? అని అడుగుతున్నారు. ఆ అబ్బాయి ఎవరో నాకూ తెలుసుకోవాలని ఉంది. ఈ ఫన్నీ రూమర్ గురించి ఏం మాట్లాడాలో కూడా తెలియట్లేదు. త్వరలోనే పెళ్లవుతుంది. అయితే.. వరుడిని మీరే వెతికిపెట్టి నాకు చెప్పండి. కల్యాణ వేదిక, ఆ లోకేషన్ వివరాలు కూడా పంపండి. సరేనా? అని వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఇక ఈ జాబితాలో తమన్నా, శ్రుతిహాసన్, అనుపమ పరమేశ్వరన్, సాయిపల్లవి చాలామంది హీరోయిన్స్ ఉన్నారు. 'మాకు పెళ్లి కుదిరితే, మేమే చెబుతాం' అంటూ వాళ్లు మొత్తుకున్న సందర్భాలెన్నో. తెలుగు అగ్ర కథానాయకుడు ప్రభాస్, కథానాయిక అనుష్కలకు అయితే, సోషల్‌మీడియా ఎన్నిసార్లు పెళ్లి చేసిందో లెక్కేలేదు.



# మళ్లీ అవకాశాలు అంగీకరిస్తున్నా

### నటి రేణూదేశాయ్ వెల్లడి

ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు. 'నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి. కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించలేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు. మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, అదే నా లక్ష్యం కాదు. 15 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను.. కానీ, దానికి ప్రాధాన్యం ఇవ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లైతే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేదని రేణు చెప్పారు. తనకు ఇప్పుడు గొప్ప పాత్రలు వస్తున్నాయన్నారు. మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాల్లో ఛాన్స్‌లు వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అత్తగారి పాత్రకు ఓకే చేసినట్లు చెప్పారు. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందన్నారు. అత్తాకోడళ్లకు సంబంధించిన కామెడీ చిత్రంగా అది రానున్నట్లు వెల్లడించారు. తనకు ఆధ్యాత్మిక మార్గం అంటే ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉందని రేణూ దేశాయ్ చెప్పారు.




# నవీన్ పోలిశెట్టి...అనగనగా ఒక రాజు

జాతిరత్నాలు తరువాత మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో వచ్చాడు. ఇక ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక దాని తరువాత నవీన్ నటిస్తున్న చిత్రం అనగనగా ఒక రాజు. కొన్ని కారణాల వలన ఆగుతూ వచ్చింది. మారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు. మొదట ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది అని చెప్పారు. ఆ తరువాత ఆమె ప్లేస్ ను మీనాక్షీ చౌదరి రీప్లేస్ చేసింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, వీడియోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక నవీన్ తన సినిమాకు ఏ రేంజ్ లో ప్రమోషన్స్ చేస్తుందో అన్న విషయం అందరికీ తెల్సిందే. ముఖ్యంగా అనగనగా ఒక రాజు సినిమా ప్రమోషన్స్ భాద్యత మొత్తం నవీన్ తన భుజాల మీద వేసుకున్నాడు. ప్రతి పండగకు అందరూ తమ సినిమావైపు తిరిగి చూసేలా ప్రమోషన్స్ చేస్తాడు. మొన్న దసరాకు ప్లలెటూరు వెళ్ళి అక్కడున్నవారితో సినిమా గురించి మాట్లాడి దసరా శుభాకాంక్షలు చెప్పించాడు. ఇప్పుడు దీపావళీకి కూడా మరో కొత్త కాన్సెప్ట్ తో వచ్చేశాడు. దీపావళీ టపాకాయలు అమ్ముతూ తన సినిమా గురించి చెప్పుకొచ్చాడు. అనగనగా ఒక రాజు ఫుల్ ఎంటర్ టైన్మెంట్. దీపావళీ నుంచి సంక్రాంతి వరకు ఇది పేలుతూనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా అనగనగా ఒక రాజు నుంచి మొదటి సాంగ్ ను త్వరలోనే రిలీజ్ కానుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఈ ప్రమోషన్స్ చూసి .. నిజంగా నవీన్ జాతిరత్నం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14 న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమాతో రాజుగారు ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# సుజీత్ -దానయ్యల మధ్య విభేదాలు

### పోస్ట్‌తో ఫుల్‌స్టాప్ పెట్టిన సుజీత్

బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య-సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.

